కథానిక:

డాక్టరు పెళ్లాం

శ్రీ కంచనపల్లి వెంకట కిషన్‌రావు

బ్రూతాన్సు తకతక కర్రవాకి ఆరోడ వల్లో మునిగిపోతున్న రమ - 'రామారావు డాక్టర్' - గారి అర్ధాంగి - ఇహలోకంలోకి వచ్చివడింది.

అంతవరకూ అమె నాక్రమించిన ఆలోచనల్లో ఏనేనో మధుర వ్యస్నాలుకవి. ఎవరేవి అత్మ సంతృప్తి నందుకొంది. ఆనాడు రమ విజంగా ఎంతో ఆనందంగా ఉంది.

దానికార్యారణం లేకపోలేదు ఎన్నడూ లోగులూ, రోగుల సేవలూ తప్పితే మరోటి తృప్తిఎరంలోకి రావడం - కలనైనా ఇదగ పివ్వని రామారావు అనాడు రమ ను ఏవి మాటు తీసుకుపోతున్నాడు.

అందుకే ఉన్నవాటిల్లోకి అందమైన, అరుదైన చీర, జాకెట్టూ కట్టుకొంది. అంగట్లో అర్థరూపాయి ఇచ్చి మొగిలిరేకు తెప్పించింది. నందవూలను అందంగా కూర్చి నాజూకైన కుండలేసి. మత్తుమల్లెల హారం మనుతలదాకా మని తలనిండా పెట్టుకొంది.

"రమా. ఏ విశ్వాళ పెళ్ళికూతుర్లా ఉన్నావ్"

"మీరు పెళ్ళికొడుకులా లేరేంటి?"

"అయితే ఇకనేం ఈ రాత్రి"

"ఛీ. పొండి - మరేమో - చిన్నపిల్లలైపోతున్నారు" సిగ్గుతెరలు గులాబీరెక్కల్లో పైకి తోలుతూలాడగా 'రమ' గోముగా అంది

'చిన్నపిల్లలు వచ్చిందాకా - అంటే ___ పుట్టేందాకా మనమిద్దరమూ చిన్నపిల్లలమే" ___ అంటూనే రమను తన కౌగిల్లోకి తీసుకొన్నాడు. కలమీదుగా తన తలను పెట్టి మొగలిరేకు మగంధాన్ని ఆస్వాదించాడు.

"వదలండి. త్వరగా భోంచేద్దుదుగాని"

"అ పుడు పుడు - మాటలసందర్భంలో అసలే మరిచిపోయాను"

"వదలం - నన్ను మరచిపోలేదు"

___"పోలేనా ఆశ్చర్యపడవలసింది లేదు"

కనుక, రామారావుకు అన్నం పెట్టింది. కడుక్కుంటున్నా అప్పే అడిగి అడిగిమరీ వడ్డించింది. ఉన్న పెరుగంతా తనకే పోసింది. పేస్కుంటా పెళ్ళికో పోసినట్లు పోసింది.

"రమా' - యీవాళ ఇంత ఉత్సాహంగా ఉన్నావేమిటి?"

"నాకోరిక ఐన్నాళ్ళకు తీరుతున్నాడుగా"

"ఓ అందుకేనా"

భోజనం ముగించుకొని తక్కువగా. వీడ్గా. టిక్‌టాక్‌గా తయారయ్యాడు.

ప్రేమతో జాంబూరాం అందింది అది నములుతూంటే నెరి జామిలాగా చూస్తూ విలుకుంది రమ.

"ఏమిటలా చూస్తున్నావ్"

"మిమ్మల్నే"

"జేనంత బాగున్నానా"

"అవును"

"నీ అందాన్నికూడా ఎన్నడూ ఇలాగే చూస్తూతుండాలని అనిపిస్తుంది. కానీ..."

"...కానీ..."

"ఏంచేయను చెప్పు. అవకాశ రోగులు. నిరక్షరాస్యత బాధల్లో బాధపడుతుంటే. వజ్రకమైన ఈ తుచ్ఛ సౌఖ్యం కోసం నా మనుయం మృగాడిలేయలేను రమా"

రమ ముఖం ముడుచుకొంది.

గణగణ మంటూ టెలిఫోన్ మ్రోగింది. రామారావు పోనుదగ్గిరకి వెళ్ళాడు.

కొద్దు నిముషాలు ఏదో మాట్లాడాడు.

"రమా! చాలా సీరియస్ ... త్వరగా వెళ్ళాలి."

"ఏమిటండీ.సీరియస్ ఎవరికి - మీరు తప్పితే అగవర్నమెంటుకి మరెవ్వరూ డాక్టరులేరా?"

"అగండి నా హృదయాన్ని బాధపరచి, రోగుల హృదయాల బాధ తీర్చాలని వెళుతున్నారా? ఈ ప్రోగాంని కాన్సిల్ చేస్తే నేనిక మీతో మాట్లాడను."

"శేంక్స్—అనవసరంగా రోగుల సేవ చేస్తే పుణ్యమూ, పురుషార్థమూ వస్తాయ్."

"అల్లాగయితే వెళ్ళండి. ఇంకా ఉన్నా రెందుకు?"

"రమా! టైంలేదు. నీతో మాట్లాడాల్సి. రామారావు తరచరా వెళ్ళిపోయాడు.

రమ కళ్ళవెంట నీళ్లు జలజలా రాలాయి అలోచనలు మెదిలాయ్ ..

ఛీ...ఛీ...డాక్టర్లకు భార్యలు కావడం కంటే నరకంలోపడి బాధపడటమేమో. అ స్త మానం రోగులు. సూదులు అంటూ పోడులు చెప్పడం తప్పితే కట్టుకొన్నభార్య—అందులో తనలాంటి అందమైన భార్య ఒహతి ఇంట్లో ఉందనీ, ఆమెలోని యౌవనోద్రేకం గుర్తుం మీద పడుగెత్తుకుందనీ, పొంతమయిన పక్షాలు వారి చేతుల స్పర్శలకు తహ తహ లాడుతున్నాయనీ, అ మృతం చిందించే అధరాలు, వారి అధరాల ఆలింగనాన్ని కోరుకున్నాయనీ తెలుసుకోదు".

బ్రహ్మదేవుడా! ఈ డాక్టర్ల సందర్శి ఎందుకు సృష్టించావయ్యా! నోరులేని ఉన్నా మెదవలెని తనలాంటి భార్యల హృదయాల్లో అగ్నిపర్వతాలు బ్రద్దలు చేయడానికా నిరంతరం యవ్వనోద్రేకంలో పొంగిపోయే అశాంతిహారుల్ని తమ లో తాపే అంతం చేసుకోడానికా—

___అసలీ రోగులంతా ఎప్పుడు బాగుండును. ఈ డాక్టర్ల కందరికీ విశ్రాంతి కలిగుండేది ఎప్పుడూ తమ ముఖంలోకే చూస్తూ అహోరాత్రులు తెలియక కాలం గడిపేవారు.

కాని అది సాధ్యమా? వెర్రి ఊహ...

అలోచనల్లో తల నగిలిపోయింది...

మగతగా విద్దురపోయింది రమ.

• • •

తెల్లవారింది. మందంమీద రాత్రి ఒంటి గంటకొచ్చి, క్రమతో అలసిపోయి, - పడుకొన్న రామారావు వంటిమీదపడికోడల్లని లేయనరేంది.

ఎదుటగా రమ...

రమ మనస్సు యింతత్వరగా మారుతుందనుకోలేదు. అందులో ఎన్నడూలేనిదీ కాఫీ అలవాటులేంది. ఈరోజు బెడ్‌కాఫీతో అహ్వానించే రమనిచూసి రామారావు ఆశ్చర్యపోయాడు. లేచి కూర్చున్నాడు

"నన్ను క్షమించరూ" అంటూ కంటినీరు పెట్టుకొంది రమ. చేతిలోని కాఫీ కప్పు కాంచెం వణికింది.

"ఫర్వాలేదు రమా ... అయినా నీ కింత త్వరలో మార్పు కలిగిందేమిటి?"

"మీరు వెళ్ళింతర్వాత వెర్రి వెర్రి ఆలోచనలతో పడుకున్నాను. నిద్రలో ఒక కల వచ్చింది. అందులో నేను తీ వమైన వ్యాధి గ్రస్తురాలినైనాను. మా పూళ్ళో అంతమంది డాక్టర్లున్నా ఎవరూ నా వంతేనా రాలేదు.. నా రోగం కుదర్చలేదు. అలాగే విపరీతమైన బాధతో కుమిలి కుమిలి ఏడుస్తున్నాను కానీ లాభం లేకపోయింది 'నీ వన్నా నేరోగులంతా దావాలని' అని అంతరాత్మ ఆక్రోశించింది. నే నలాగే మండుమీద జీవం వదిలాను"—వెక్కి వెక్కి ఏడుస్తూ చెప్పింది రమ.

"భలే కల బాగా వచ్చేసింది" ___అంటూ రమ చేతికో కాఫీ కప్పుని టేబుల్‌మీద పెట్టి రమను తన హృదయానికి చేర్చుకొన్నాడు డాక్టరు రామారావు.

దెయ్యాలెక్కడ?

రచన:
తా యా రు

ఆకాశాన్ని దూసుకొని
'రాకెటులు'
వరుగిడుతుంటే
దెయ్యాలెక్కడరా?
చీకటిలాంటి మనసులోనే
దెయ్యాలున్నాయి గదరా!
అందుకే ఆ చీకటి మనకొద్దు
ఆ పాడుచీకటి
అసలేవద్దు

అమరావతి (శిల్పం)

చిత్రం: యం.ఎస్. రాజు. ఏలూరు.

ఆధునిక రష్యన్ కవిత

కవితా సందర్శనం

మూలం: బోరిస్ పాస్టర్‌నాక్
అనుకృతి: శ్రీ సోమసుందర్

శ్రీ కవితా! నీపై కవధం చేస్తున్నా
నా కంఠము రుద్ధమై పీగిపోవునందాకా
నా గానం ఆగబోదు, మధుర మధుర గాయనులకు
గర్వోద్ధతివా? కాదుసుమీ
నీవె గ్రీష్మ విదాఘమవు - సామాన్యుని యాత్రకేవు
సామంత రాజ్యాని వీవు -
పాటల వల్ల నివి కావు;
నీవే జీవనరధ్యవు, ప్రకోపివి -
పునరుజ్జీవనకారివి, వసంతమవు
కారుటీరుం రేల మెరయు జీవనకాంతి దుర్గము
బాధా పరిదేవన లెచ్చట, మూలు లెచట
నె త్తుటివాక లెచట చిదికిన ఎడలెచ్చట
మనరినవో మూగినవో పారినవో ప్రేరినవో
అచటనుండి మెలమెల్లగ ఆవిరివై వెలికిదనెదు;
జలదళకలమై కలగెదు;
ఓ కవితా! జీవన సంభరితా!
చిక్కుల విదరించి సుతారముగ నీవు సాగెదవే!
మణువు తిరుగు యనువదారి
విడదీసే పొలిమేరవు.
కానీ నీ వనవరతం సంపూర్ణ గీతికా కలకము;
పాంథశాల విడచి కొత్త మజిలీకి
ప్రాకులాడు చుందు కుందుదురే -
మానవు లెల్లప్పుడు గృహోన్ముఖులు,
గానంతో హానంతో సంతుష్టులు కాదుసుమీ
భీతి నడుమ నలిగిపోవు మూగవదిన హరిణమ్ములు;
గుత్తులుగా వ్రేలాడిన ద్రాక్షపండ్ల రసంగ్రోలి
దీర్ఘ నిశల గడచి నడచి నిశాంతాల వ్రాలి
మంత్రోచ్చారణతో దివ్య శ్లోక స్వరముల
నాకాశము వంటునట్లు వల్లింతురు,
ఇంటికప్పు లెగురునట్లు మ్రోయింతురు;
లయ శ్రుతుల యమకమ్ముల బంధాల మెరపింతురు!
కవితా, జీవామృత సంభరితా!
ఎక్కడ ఒక శూన్యమైన సత్యవాద ముందినదో
కళాయి బాల్చీల నింపు కుటాయి ధారల్లు
అహరహమూ నింపుదువే అఖిల జీవనాసారం
తెరచుకొని ఒరవడి పుస్తకాల వెలిగ్రక్కెడు
వసంత చేతన సారం! ఓహో నా కవితా -
మామక జీవన భరితా!

రామప్ప దేవాలయంలో మహా నంది శిల్పం



ప్రతికృతి: బలిజేపల్లి మూడవరావు. విశాఖ.

విశాలాంధ్ర సంక్రాంతి సువర్ణ సంచిక

నా కథా రచన

[నవంబరు 18 వ తేదీన విశాలాంధ్ర ప్రచురణాలయంలో జరిగిన 94 వ సాహిత్య గోష్ఠిలో ప్రసిద్ధ కథారచయిత శ్రీ పురాణం సుబ్రహ్మణ్యశర్మ 'తెలుగుకథానిక' అన్న అంశంపై చదివిన వ్యాసాన్ని విశాలాంధ్ర పాఠకులకు అందించడానికి సంతోషిస్తున్నాం. —సం॥]

కథలంటే - మనస తొవలూ, కొన్ని తుందలూ - నాజా విశ్వాలూ, అంతికలూ, తక్కెర కర్రీలు, చేగోడీలూ - పెసర పుణుకులూ, శాంతాయలూ - మొక్కజొన్న పొత్తులూ, జున్నూటూ - పీచు మిఠాయీ, అల్లం పెసరట్టూ, బెల్లపు పరమాన్నమూ, ఇవన్నీ అందరికీ ఎంత ఇష్టమో చిన్నప్పట్నుంచీ నాకు కథలంటే అంత యిష్టం

ఇష్టదేవతారాధన చేయమంటే ముద్దముద్దకి నాకు కథలు చెప్పి నాచేత అన్నం తినిపించిన నా పెద్ద తలులకు నేను మొదట నమస్కారం చేస్తాను.

కథలంటే నేను చెబికొనుకునే వారినని చెబితే, ఐన్నుకు నా చెవులుచూసి నేను అబద్ధం చెబుతున్నానని మీరు అనొచ్చు. అ మాటకొస్తే మీరో చాలా మందికి కథలంటే బుద్ధనే - నాకుమల్లే మీరంతా కథలంటే చెవికోసుకుంటారని భావిస్తే నేనొక్కడినే తెలివితక్కువవాడిని కాదని నాకు కాస్త ధైర్యంగా వుంటుంది.

నన్ను కథల గురించి చెప్పమనడం అశాంతి కాలం ఎంతుందో గుర్తించి చెప్పమన్నట్టూ, సముద్రం లోతు అ దిగినట్లు కొండ ఎత్తుకొలవ మన్నట్టూ. వంతొమ్మిదో యెక్కం ఇరవై ఇరవైలందాకా తంత్రింపులాగా వస్తుచెప్పమన్నట్టూ తానిస్తున్నాను. ముందు చెనకలు తెరిచి నాకు కథలంటే పుండే నెరి వ్యామోహంతో, పొట్టివాడు పొడుగ్గావున్న నాలాకు అమ్మాయిని కౌగలించుకోడానికి వ్యర్థంగా ప్రయత్నంచేసినట్లు నేనీ వ్యవహారంలోకి అతిసుమ్మరిలా తొరబడ్డాను.

చదివేవాడికి వ్రాసేవాడు లోకువ

నాలుక బైటపెట్టి కక్కొరేస్తూ ఏవిటికథ అని అడుగుతూన్నపుడు గోదరమయ్యే అవక్తి. ఉత్సాహం. అ కథ చెప్పనపుడు కలిగే ఆశ్చర్యం అద్భుతం సంతోషం ఇవన్నీ వ్రాసిన కథలోంచి తడుపుకునేవాడికి కలిగేలా చేయడం తప్పనిసరియ్యేమీద దివిశర్ల 'లాటిదని నేనమకుంటాను.

కొగిలింత ఎండుకంత చెత్తగా వుంటుందో ముద్దుఎండుకంత రుచిగావుంటుందో ఎవరూ చెప్ప లేవట్లే కథలు ఎందుకు రాస్తుంటామో ఎవరూ సరిగా అక్కున చెప్ప లేరు.

కథలు బ్రతికో పుట్టి నాడకర్యాలా జరుపుకొస్తాయి. అవి కలం మీంచి కాగితం మీదకుడుకుతాయంటే కూడా నమ్మేవారున్నారు.

హరికథలు. బుర్రకథలు. వీరికథలు. బూతుకథలు. కట్టుకథలు. కనికట్టుకథలు. పొడుపుకథలు. పొడుగుకథలు. పొట్టికథలు. పిట్టకథలు. కారికథలు. ప్రేమ కథలూ అంటూ రకరకాలైన కథలు చెప్పుకోవడం వినడం మనకి అలవాటు.

ముందణాయంత్రం రావడంతో అడుగుకంగా కథలు చెప్పడంలోంచి వ్రాయడంలోకి వినడంలోంచి చదవడంలోకి మనం వచ్చేస్తున్నామన నాపన, అందుకే వ్రాసిన కథల కంటె వ్రాయనికథలు చాలా ఇంటరెస్టింగుగా వుంటాయి.

కథలు - కలలు

కథలన్నీ గతంలోంచి పుడతాయి. అంటే కథలు జరుగుతాయి. జరుగుతాయి కనుక జరిగిన కథలంటూనూ వర్తమానంలో మనం కనే ఏవే కథలన్నీ ఇదివరకే ఎక్కడో ఎవరికో జరిగినట్టివే - అంటే జరగని కథలు జరిగినట్టు వూహించి వ్రాస్తాము జరగదని తెలిసే - జరిగినట్లు వూహించుకొని ఆనందిస్తాడు వాకకుడు.

ఉన్నది లేనట్లు లేనిది వున్నట్లు కల్పించడమే కథ!

ఇదే విధంగా ఏర్పడిశే'కలం' అవుతుంది.

కలలు కనేవాళ్ళంతా కథలు చెప్పకపోయినా కథలు చెప్పేవాళ్ళంతా కలలు కనగలరు.

నేను ఎలా కథకుర్నయ్యానో, నాకు కథా రచనవల్ల ఎవరు ప్రోత్సాహం కల్పించారో, ఏయే పరిస్థితులు, ఎటువంటి సంగతులు నా అశయాలను, అభిప్రాయాలను తీర్చిదిద్దాయో అని కొంచెం జ్ఞాపకం చేసుకొని నాకూ కథకూ వుండే సంబంధాన్ని చెప్పడానికి ప్రయత్నిద్దామని అనుకుంటున్నాను.

శూన్యం నుంచి ప్రారంభిస్తే శూన్యంలో కలిసిపోయే క్రమానికం వుంది కాబట్టి. ఈ పరిణామక్రమణం అయినప్పటికీ 'నా'తో ప్రారంభించి యీ పద్మవ్యూహంలోకి కొరవడాలని నేను ఏకగ్రీవంగా అనుకున్నాను.

కథలనిచ్చి దానంతటదే నాకు ఎక్కిందో ఎవరేనా ఎక్కించారో నాకైతే గుర్తులేదు కాని నా చిన్నతనంలో పెద్దవాళ్ళు విసిరించిన పుస్తకాలు, పత్రికలు నాకా రొద్దా చదివి నేను బాగా రాటుదేరాను.

ఎవరికీ కనపడకుండా ఏ మూలమూరో కూర్చుని ఏదో పుస్తకం చదవకుండా పూర్తయేవరకూ చదివిపారేయడం 'చదువు కూడబెట్టాడే' అనవాటయింది.

లాంతరు స్తంభాన్ని గుద్దుకుంటూ పుస్తకం చదువుతూ రోడ్డుమీద ట్రాఫిక్ పోలీసువల్లో వడేలా వడవడం పెద్దయాక నేర్చుకున్నాను.

క్రీయుకులు దమిడిపాటి కామేశ్వరరావుగారు. చింతదీక్షితులుగారు గుడిపాటి వెంకటరమణగారు గొబ్బూరు వెంకటానంద రామవరావుగారు.

ఏలూరు వాసం

ఏలూరు గురించి చెప్పకపోతే నాకు పుట్టింటి పేరు మర్చిపోయినట్లుంటుంది అశ్చర్య పై. యం. హెచ్. ఎ. గ్రంథాలయం. కన్యకాపరమేశ్వరి గ్రంథాలయంలో ఒక చిన్న గ్రంథాలయం వుండేది. ఈ రెండు గ్రంథాలయాలూ నా జీవితంలో, నన్ను సాహిత్యాభిలాషిగా తీర్చిదిద్దడంలో చాలా ప్రముఖపాత్ర వహించాయి. ఇక్కడకొచ్చిన వారి నవలలతో ప్రారంభించి దొరికిన పుస్తకమల్లా చదివాను. క్లాసులు ఎగకొట్టి యీ లైబ్రరీలు తెరిచినప్పటినుంచీ మూసే వరకూ చదువుతూ వుండేవాడిని అ స్తమాను పుస్తకాలకోసం తెగఆరుగుతూంటే రోజుకి రెండు పుస్తకాలంటె ఇవ్వనని ఒక రోజు ఏకు కావలసిన పుస్తకం ఎంచుకు చేయకుండా తీసుకోమని వై. ఎమ్ హెచ్ ఎ.లోనూ నాకు అవకాశాలిచ్చారు. అప్పుడు చెనువారం వారం 'వజ్రాశక్తి'చదువుతూ వుండేవాడిని. నిలువుదోపిడీ అనే ఒక డిటెక్టివ్ నవల బూర్‌చుమ్నా (రక్తపుమచ్చ) అనే గొప్ప మైన ప్రేమకథా (లవర్ స్టోరీ) వ్రాశా. సర్వశ్రీ పాలగుమ్మి పద్మరాజు, అడంబి సుబ్బారాయుడుగారు, త్యాగి శేషగిరిరావుగారు, పాలగుమ్మి విశ్వనాథశాస్త్రిగారు, ఏల్లూరి నరసింహంగారు, చల్లాపి అవధానిగారు, వీరంతా నాకు గురువరం వరలోనివారు. వంగ్మయతం క్లాసులో నేనూ టి. వి. రామేశ్వరరావు, నండూరి సత్యనారాయణ, గుంటూరు సూర్యనారాయణ. గట్టిగ ఎంకటూపు వుండే వాళ్లం. పద్మరకతలో నాకూ గట్టిగ వెంకటూపుకి పోటీ పడేవి వాడేమోరంగోద్దంగా వ్రాసుకొచ్చేవాడు. నేను తంగో ఎండోకుండా లేకుండా వ ధ్యాం వ్రాసి తడివేసేవాడిని. వాడ్ని కొంచెం గౌరవించేవాడు. నన్ను పద్యాలు వ్రాసినా లెక్కల్లో నున్నా పద్యిపండుకు మేష్టర్లు దండించేవారు. కవుకి యీదేశంలో నరగా గౌరవం జరగటంలేదని నా కన్నదే తెలిసిపోయింది.

నా బాల్యదశలో అతిముఖ్యమైనటు వంటి భాగం ఏలూర్లో గడిచిపోయింది. చెప్పుకోదగ్గదీ, కొంచలో ఈజాలదినదీ ఏలా మరిపోయాయో యిప్పుడైతే జ్ఞాపకం లేదు.

ఆనందవాణి ప్రోత్సాహం

మళ్ళీ ఆనందవాణే నాకు ప్రోత్సాహం మిచ్చింది. 1943 లో 'గోడమీద పాలీసు' అనే నా కథను ఆంధ్రదాగు దీపావళి పత్రికలో ముద్రించాడు. దాన్తో నా ఉద్యోగం కూడా పోయింది. వైశాఖగారు అ వెను వెంటనే ఆంధ్ర పత్రిక పత్రిక వారపత్రిక కూడా నా రచనలను ప్రచురించి ఆదరించింది రెండవ ప్రపంచ యుద్ధం ముగిసిన తర్వాత స్వాతంత్ర్యం వచ్చాక ఈ మధ్యకాలంలో పుస్తక రచయితలలో నేనూ ఒకడ్ని. నా కథారచన విశాఖపట్నంలో బాగా సాగింది. ఆనందవాణి ఆంధ్రపత్రిక పత్రిక వారపత్రిక. ఆంధ్ర పత్రిక. దినపత్రిక, తెలుగుస్వతంత్ర యింకా అనేక యితర పత్రికలు కథలు ప్రచురించి ప్రోత్సాహమిచ్చి ఆదరించాయి. కథలు వ్రాస్తే డబ్బొస్తుందనికూడా అనుకోలేదు. ఆ దృష్టి ఎందుకో ఎన్నడూలేదు.

దృక్పథం వుండాలి

మనం కథలు వ్రాస్తూండటం. అవి అచ్చు పడుతూంటే చూసి ఆ నందించడం, ఎవరేనా బాగున్నాయంటే సంతోషించడం, దరిద్రంగా వున్నాయంటే యీర్ష్యపడుతున్నాడు నన్ను చూసి అని తృప్తిపొందడం - మనతోపాటు వ్రాసేవాళ్ళతో పోల్చి చూసుకుని తులనాత్మక పరిశీలన చేసుకుని పరవాలేదు అనుకోవడం తప్పించి రచయితగా నాకు వర్తిన దృక్పథం ఏర్పడలేదు. కొంతకాలం వ్రాశాక ఏ కథైనా తిరిగొస్తే దాన్ని మళ్ళీ ఎలా వుపయోగించుకోవాలో ఆకిటుకు తెలుస్తుంది. ఒక దారి తెన్నూ, మంచి చెడూ, దృక్పథం అంటూ లేకుండా వ్రాసిన కథలు వందల సంఖ్యలో వున్నాయి. అవన్నీ కళ్ళలాయానే ఎంగ్ యిటోతో వ్రాసినవే. ఇవి ప్రచురణాన్ని తృప్తపరించడానికేగాని ముందడానికిగాని రాస్తున్నవి. సమాజానికి, రచయితకి వుండే బాధ్యతని గుర్తు తెచ్చుకుని బాధ్యతగల పెట్టుకుని రాసినవి కూడా నేను చెప్పలేను. కాని ఎందుకురాసేవుకథలు అని ఎవరైనా ఏనాడైనా నొక్కి అడిగితే ఏరకముగనా జవాబుచెప్పాలి చెప్పవలసిన అవసరంవచ్చినప్పుడు పరదా కోసమే రాసేస్తుంటాడ్. నా ఆనందంకోసం కొన్నికాగితాలు అచ్చువేసాడ్రుగార్. అని చెప్పెయ్యొచ్చు. తీరాలలో చెప్పేశాక కూడా మన నెందుకోబాధపడుతుంది. గిలాగిలాకొట్టుకుంటుంది. ఏంచెప్పడానికి రాశాను...అన్న ప్రశ్నప్రశ్నలాగే నిలిచిపోతుంది అద్భుతయినా ఆనెద్దుగా ఇందుకోసంరాశాను. ఇదిగా దృక్పథం అని రచయిత అయిపనపడాల్సిన రోజొస్తుంది.

(తరువాయి వచ్చేవారం)

గ్రంథ సమీక్ష

అంతిమ ఘడియ

రచన: సోంపల్లి బాపయ్య;
వెల: రు. 4.25
ప్రచురణ: కవితా నిలయం
నూతక్కి పోస్టు
గుంటూరు జిల్లా

కథ: సాంఘికం. ఒక శ్రీ. 18 పురుష పాత్రలు, 7 అంకాలు.

నందయ్య ధనికుడు, ఆతనికి బాల్యం నుంచి ఎత్తిపెంచాడు అమరయ్య, నందయ్య వ్యవహర్త యాక, దాన శీలుడయాడు. ఆతని యింట కుమార్ అనే యువకుడు, రూప అనే అమరయ్య మనుమరాలు విద్యాబుద్ధులు నేర్చారు. నందయ్య వారసులు రూపకు నందయ్యకు అక్రమ సంబంధం అంటగట్టి ప్రచారం చేశారు. నందయ్య ఇల్లు దోయిస్తారు. అమరయ్య ఇండిపైనుంచి పడి మరణిస్తాడు. చివరకు నందయ్యను హత్యచేస్తాడు. నందయ్య రూపను కుమార్ చేతికి పెట్టి కన్నీ మూస్తారు.

రచయిత క్రమకోర్పు వారసులో ఉండే దుష్టత్వం చిందిన వారికి బుద్ధి చెప్ప ప్రయత్నించాడు. నేటి నాటక రచన ఎంత కుంటతెరో వున్నా భాషలో మాధుర్యం, సంపన్నతలో బాగ వివరిక. సంభాషణలో పాత్రల వ్యక్తిత్వ పోషణ చాలా అవసరం. రచయిత ముందు ముందు శక్తివంతమైన గ్రామీణ వస్తువుల నాటకంగా చిత్రించి ఎంచి ప్రయోగం సాధిస్తారని ఆశిస్తాం.

—మైత్రేయ

నవకథా విపంచి

సంకలనం
వెల: రు. 4.50 పుటలు 288
గోదా గ్రంథమాల,
ఉరిపాలెం. • కృష్ణాజిల్లా.

(వజ్రాలను మోసంచేయడం ఒక కళగా రూపొందించి విజ్ఞానం పొందిన రామశాస్త్రి 'పీతల్‌కాద్వాలా' (శ్రీవేటూరి శివరామశాస్త్రి) నుంచి అందరికీ నేర్చుకోవలసిన ప్రాణాపాయకర 'పీలూ' అమరిత్వం (శ్రీ కరంది పోసులాలు) వరకూ మానవుని చిత్రిన్న మనస్తత్వాలను, సాంఘిక పరిస్థితులను చిత్రిస్తున్నాయి ఈ కథలు.

అయితే కథలలో చెప్పదలచిన విషయం ఉదాత్తతను అందుకొనేలా చెప్పినకథలు కొత్తదనం. సౌందర్యాన్వేషణ. ఇక మత్కరం. 'పీతల్ కాదాలాలు' మాత్రమే మిగిలినవి అంతంతగా వున్నాయి.

(మహీధర)

కడుపు సం॥మైన నొప్పులకు, బాధల చికిత్సకు

బాకిలా

(రాష్ట్ర ప్రభుత్వ రిజిస్టర్డ్ నం. 168344)

ఉదరశూల, అమ్లశూల, కడుపు నొప్పి, లివరులో నొప్పి, గుండెలో మంట, పుల్లత్రేన్పులు, మలబద్ధకము మొ॥ వాటికి దివ్యౌషధం.

1 సీసా రూ॥ 3/- 3 సీసాలు రూ॥ 8.50 ప్యాకింగ్ మరియు పంపుటకయ్యే ఖర్చులు అదనం. కొరినచో టోకు ధరలు తెలుపబడును.

ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులో వ్రాయండి.

ది బాకిలా ఔషధాలయం
149, మహాత్మా గాంధీ రోడ్, కలకత్తా-7